క్లుప్తంగా

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన రూరల్ ఎమ్మెల్యే



డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలిశారు. నిజామాబాద్ జిల్లాలో, రూరల్ నియోజవర్గంలో పార్టీ విధి విధానాల అమలు, పార్టీ బలోపే తం కోసం తీసుకుంటున్న చర్యల గురించి మీ నాక్షి నటరాజన్‌తో ఎమ్మెల్యే చర్చించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు ఆయన వివరించారు. క్షేత్రస్థాయిలో ప్ర తి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి, వారిని చైతన్యం చేయాలని, స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను పార్టీ అ భ్యర్థులు గెలుచుకునేలా కృషి చేయాలని మీనా క్షి నటరాజన్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ




జక్రాన్‌పల్లి : మండలంలోని అర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తొందరగా పనులు ప్రారంభించి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సందీప్, మాజీ సర్పంచులు పద్మ రాజేందర్, మండల పంచాయతీ ఆఫీసర్ యూసుఫ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి హరీష్, కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, ఏనుగు నర్సారెడ్డి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, డీసీవో శ్రీనివాస్ రావుతో కలిసి బుధవారం పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంట వెంటనే తరలించాలని సూచించారు. క్లస్టర్ ఆఫీసర్ స్వప్న, సొసైటీ కార్యదర్శి పాల్గొన్నారు.

శరవేగంగా మున్సిపల్ ఆడిట్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్‌కు సంబంధించిన 2024–25 సంవత్సరం ఆదాయ, వ్యయాలలపై బుధవారం అధికారులు ఆడిట్ నిర్వహించారు. ఇంజినీరింగ్ విభాగం, ఆర్వో విభాగంనకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆడిట్ అధికారులు జోర్‌మాల, చంద్రలేఖ, శివప్రసాద్, సుదర్శన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను త్వరగా అందించాలి

రుద్రూర్: విద్యార్థులకు అవసరమగు సర్టిఫికెట్లను త్వరగా అందించాలని, జాప్యం చేయడం సరికాదని సీపీఐ నాయకులు అన్నారు. ఈ మేరకు కోటగిరి తహసీల్ కార్యాలయం వద్ద బుధవారం వారు ధర్నా చేశారు. మండల కార్యదర్శి విఠల్ గౌడ్, నల్ల గంగాధర్ , రాజు, రాములు, గజేందర్, వీరేశం, శంకర్, దత్తు తదితరులు పాల్గొన్నారు

సేంద్రియ సాగుకు నాళేశ్వర్ ఎంపిక



నవీపేట: ప్రకృతి వ్యవసాయ సాగులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్(ఎన్ఎంఎన్ఎఫ్) పథకానికి మండలంలోని నాళేశ్వర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఏవో నవీన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో బుధవారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సేంద్రియ సాగు వైపు మొగ్గుచూపడం హర్షించదగిన విషయమన్నారు. పథకంలో భాగంగా మొదటి దశలో 125 మంది రైతులను ఎంపిక చేసి పలు సూచనలు చేశామన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, ఏఈవో వసంత్‌కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్‌రావ్, ప్రవీణ్, పోతన్న, రమేష్, సంపత్, బోజారామ్ పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి
- నగరంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి

నిజామాబాద్ సిటీ : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎస్టీ కార్పొరేష న్ చైర్మన్ తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ హౌజింగ్‌బోర్డు కాలనీలో బుధవారం కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వాటంతట అవే వస్తాయని, కష్టకాలంలో పార్టీకి సేవచేసినవారికి పదవుల్లో తగిన ప్రాధాన్యత ఖచ్చితంగా ఉంటుందన్నారు.

బాబన్‌సాహెబ్ పహడ్‌లోని ఫంక్షన్‌హాలులో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతీ డివిజన్ నుంచి ఒకరి పేరు సూచిస్తే వారినే నియమిస్తామన్నారు. ఒకరి కంటే ఎక్కువ మంది ఉంటే వారి పేర్లను నుడా చైర్మన్ కేశ వేణుకు అందించాలని సూచించారు. పార్టీలో కొత్తగా చేరిన వారికి కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. కానీ, పదవుల ఎంపికలో మాత్రం 2017కు ముందు ఉన్నవారికే తొలి ప్రాధాన్యతగా పరిగణిస్తామన్నారు. విబేదాలతో, గ్రూపులతో పార్టీకి నష్టం చేయవద్దని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన వారిపై పార్టీపరమైన చర్యలు ఉంటాయని గ్రహించాలన్నారు. పార్టీని నమ్ముకుని పార్టీకోసం పదిహేను సంవత్సరాలు కష్టపడిన నాకు ఎమ్మెల్సీ దక్కిందని వెంకట్ తెలిపారు. సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నాయకులు జావెద్ అక్రం, రత్నాకర్, బొబ్బిలి రామకృష్ణ, రాంభూపాల్‌రెడ్డి, నగర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల రీసర్వే పరిశీలన



పాములబస్తీలో రీసర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల రీసర్వేను బుధవారం మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని పాములబస్తీలో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించి క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఏఈ, వార్డు ఆఫీసర్లకు సూచించారు. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి చిదుర రమేష్, ఏఈ పావని, వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

కార్లకు బ్లాక్ ఫిల్మ్ ఉంటే చర్యలు



కారుకు ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగిస్తున్న పోలీసులు

ఖలీల్‌వాడి : కార్లపై నిషేధిత బ్లాక్ ఫిల్మ్ ఉంటే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఆర్పీ రోడ్డులో బుధవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పలువురి కార్లకు ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. 'మోటారు వాహనాల చట్టం, ఆర్టీఏ నిబంధనల ప్రకారం కార్ల డోర్ అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వేయడం నేరం అన్నారు. ఎవరైనా బ్లాక్ ఫిల్మ్ వాడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్ఎస్సైలు వినోద్, సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యశిబిరం



హెల్త్‌క్యాంపును ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్



కార్మికులకు మందులు అందజేస్తున్న వైద్యులు

నిజామాబాద్ సిటీ : మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే పారిశుధ్య కార్మికులకు బుధవారం జిల్లాకేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. ఐఎంఏ ఆధ్వర్యంలో శిబిరంను ఏర్పాటు చేయగా, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్‌క్యాంపును ప్రతీ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అపరిశుభ్రప్రదేశాల్లో పనిచేసే కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వైద్యులు సూచించిన విధంగా పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య చిట్కాలు పాటించాలన్నారు. అనంతరం మందులను కార్మికులకు అందించారు. ఎంఏసీ జయకుమార్, పారిశుధ్య పర్యవేక్షకుడు సాజిద్‌అలీ, ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి అడ్డురావడం సరికాదు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలుపుతున్న మాల మహానాడు నాయకులు

నిజామాబాద్‌నాగారం : రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుదామంటే అడ్డుకోవడం, నోటీసులు ఇవ్వడం సరికాదని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం అన్నారు. 4వ టౌన్‌లో నోటీసులు జారీ చేశారని దీనికి నిరసనగా బుధవారం మాలమహానాడు జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ అధ్యక్షతన నగరంలోని పూలాంగ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గంగారాం మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పూలాంగ్ చౌరస్తాలో నూతన అంబేడ్కర్ విగ్రహాన్ని ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, నగర ప్రధాన కార్యదర్శి గైని విద్యాసాగర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, రూరల్ మండల అధ్యక్షుడు బేగరి శోభన్, యూత్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, దండు అనిల్, సుభాష్, లావణ్య, మంజుల, పద్మ, నిఖిత, భూలక్ష్మి,విమల, శారద తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నగరంలోని రాధాకృష్ణ విద్యాలయంలోని 2007-08 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు, గురువులు

నిజామాబాద్‌అర్బన్/సుభాష్ నగర్ : నగరంలోని రాధాకృష్ణ విద్యాలయం (ఆర్యసమాజ్) 2007–08 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి మిత్రులందరూ 18 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరడంతో భావోద్వేగానికి గురయ్యారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మనం ఎంత ఎదిగినా మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులను మరవద్దని అన్నారు. చిన్నప్పుడు నేర్చుకున్న క్రమశిక్షణను మన పిల్లలకు నేర్పించాలని, ఫోన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రూప్ ఫోటో దిగి తమ గుర్తులను మరింత పదిలపరచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నికను కోరుకోవడం హర్షణీయం

- బీజేపీ జాతీయ నాయకుడు అవనీకాంత్ పండే



సుభాష్‌నగర్: దేశవ్యాప్తంగా ఒకే ఎన్నికను మేధావులు కోరుకోవడం హర్షణీయమని బీజేపీ జాతీయ నాయకుడు అవనీకాంత్ పండే అన్నారు. బుధవారం నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఒకే దేశం–ఒకే ఎన్నిక అంశంపై మేధావులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అవనీకాంత్ పాండే మాట్లాడుతూ.. దేశంలో ఎన్నికలు ఎక్కువ సార్లు జరగడం వల్ల పరిపాలనలో అంతరాయాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నికల విధానంలో సమగ్ర సంస్కరణల దిశగా బీజేపీ ముందడుగు వేస్తోందని అన్నారు. ఒకేసారి ఎన్నికలు జరిగితే సమయం, ధనం, శక్తి అన్నింటినీ ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. మేధావుల ఆలోచనలు, ఆచరణ చేయాలని సంకల్పంతో ప్రతి రాష్ట్రంలో, జిల్లాలో, మండలంలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో ప్రజాస్వామ్య వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడాలంటే మార్పులు అవసరమని, ఒకే దేశం–ఒకే ఎన్నిక వంటి సంస్కరణలు దీర్ఘకాల ప్రయోజనాలను ఇస్తాయని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి మాట్లాడుతూ.. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన ఒకే దేశం–ఒకే ఎన్నిక భావనకు బీజేపీ పూర్తిగా మద్దతు ఇస్తోందన్నారు. ఐదేళ్లకొకసారి దేశం మొత్తానికి ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలకు నష్టమేమీ ఉండదని అన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, ప్రోగ్రాం కో కన్వీనర్ కంచెట్టి గంగాధర్, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, కొండా ఆశన్న, రణదీశ్, మేధావులు, నగర పుర ప్రముఖులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు సావర్కర్‌కు ఘన నివాళి





జిల్లా కోర్టు ఆవరణలో వీర సావర్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు.. తెయూలో నివాళులు అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్ లీగల్: నగరంలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్ జయంతిని న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావర్కర్ చిత్రపటానికి పరిషత్ సభ్యులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. మాతృభూమి కోసం మరణం సైతం జననం లాంటిదేనని, వీరసావర్కర్ దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సావర్కర్ స్వాతంత్ర్యోద్యమంలో హిందుత్వ వాదాన్ని చాటారని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఫ్రీ ఇండియా సొసైటీ, అభినవ్ భారత్ సొసైటీ లాంటి సంస్థలను స్థాపించి దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారన్నారు. అభినవ భారత విప్లవ సమాజం లాంటి పత్రికలు స్థాపించి తన రచనల ద్వార స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. పరిషత్ సభ్యులు రాజ్‌కుమార్ సుబేదార్, పిల్లి శ్రీకాంత్, శశిధర్ రెడ్డి, ఉదయికృష్ణ, జయప్రకాష్, మధుసూధన్ గౌడ్, వెంకటేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వర్సిటీలో..

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో బుధవారం తెయూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అలివేలు రాజు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యమే ఊపిరిగా తన జీవితాన్ని దేశానికి అర్పించి, ఎందరో దేశభక్తులను తయారు చేసిన గొప్ప స్వాతంత్ర్య వీరుడు వీర సావర్కర్ అని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని యువతకు సూచించారు. వర్సిటీ అధ్యక్షుడు సాయి, నాయకులు నవీన్, అనిల్, అజయ్, శ్రీకాంత్, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి

- డీఎంహెచ్‌వో రాజశ్రీ
- కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ తనిఖీ



కమ్మర్‌పల్లి పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

కమ్మర్‌పల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులతోపాటు, సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. కమ్మర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా రాజశ్రీ మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ప్రతి నెల వైద్యాధికారిచే పరీక్షలు చేయించాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాక్సినేషన్ వివరాలను వైద్యాధికారి డాక్టర్ నరసింహాస్వామిని అడిగి తెలుసుకున్నారు.

మాక్లూర్‌లో..



మాక్లూర్ పీహెచ్‌సీలో..

మాక్లూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. వర్షాలు ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఆస్పత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి

వర్ని: మండల కేంద్రంలో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభించాలని సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కోరారు. ఈమేరకు వారు బుధవారం వర్ని తహసీల్దార్ సాయిలుకు వినతిపత్రం అందజేశారు. నూతన ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో స్టాఫ్ ఉండే విధంగా చర్యలు చేపట్టి ప్రారంభించాలని ఆయన కోరారు. నాయకులు నెల్లూరి లక్ష్మణ్, ఎర్ర సాయిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,700	వెండి(కిలో)	1,01,500
22 క్యారెట్స్	89,262	- నిజామాబాద్ బిజినెస్	

నిధులు మంజూరు చేయాలి



కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతాంగానికి నీరందించే చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మండల రైతులు కోరారు. ఈమేరకు వారు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి నిధులు మంజూరు చేస్తామని హామీనిచ్చినట్లు రైతులు తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, రైతులు గడ్డం నర్సారెడ్డి, వేముల గంగారాం, వేముల చిన్న నర్సయ్య, రంజిత్ ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీన్నీసుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	30	50
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	40	60

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 ఏస్(తెలుగు)-1.30, 7.35
మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-4.30, 10.30
స్క్రీన్-2 ఒక బృందావనం(తెలుగు)-11.00
నిశ్శబ్ద ప్రేమ(తెలుగు)-4.30
సింగిల్(తెలుగు)-1.30, 7.30, 10.30
స్క్రీన్-3 ఒక బృందావనం(తెలుగు)-4.30, 10.20
లిలో అండ్ స్టిచ్(ఇంగ్లీష్ 3డీ)-1.30 , 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్ -10.10, .25, 10.40 సింగిల్(తెలుగు)-1.40, 7.55
స్క్రీన్-2 లిలో అండ్ స్టిచ్(3డీ తెలుగు)-11.30,2.00
ఏస్(తెలుగు)-4.30, 10.20
ఒక బృందావనం(తెలుగు)-7.40
స్క్రీన్-3 భూల్ చుక్ మాఫ్(హిందీ)-11.35, 8.00, 10.40
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-2.15
హిట్(తెలుగు)-4.45
స్క్రీన్ -4 వీరరాజా-1991(తెలుగు)-11.00
వర్షం(తెలుగు)-1.40 -శుభం(తెలుగు)-7.30
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-5.00, 10.10
లలితామహల్ యమదొంగ దేవి సింగిల్
నటరాజ్ మిషన్ ఇంపాజిబుల్ విజయ్ హిట్

నిజాయితీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం



ఎడపల్లిలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి(బోధన్): స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు నిజాయితీపరులుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఉంటుందని అన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో నిజాయితీ గల నాయకులను గెలిపించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో అభివృద్ధి పనులను పరిశీలించి పనులు తొందరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. తహసీల్దార్ దత్తాత్రేయ, ఎంపీడీవో శంకర్‌నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.